ప్రజాశక్తి
గురువారం 6 నవంబర్ 2025 5
అనంతపురం



జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక



జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు

రాప్తాడు : మండలం నుంచి జిల్లాస్థాయి చెకుముకి సంబరాలకు రెండు జట్లు ఎంపికైనట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, మండల కన్వీనర్ ఎం.శాంతరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విభాగం నుంచి ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల 8, 9, 10వ తరగతి విద్యార్థులు కె.జ్ఞానేశ్వర్‌రెడ్డి, వై.త్రిలోచన్, జి.వెంకటసాయి ఎంపికైనట్లు తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల విభాగం నుంచి మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, గొల్లపల్లి 8, 9, 10వ తరగతికి చెందిన విద్యార్థులు పి.అమరేశ్వర్‌రెడ్డి, పి.దర్శన్‌రెడ్డి, కె.సాయిచరిత ఎంపికైనట్లు తెలిపారు. వీరంతా రాప్తాడు మండలం తరపున ఈనెల 23న జరిగే జిల్లాస్థాయి చెకుముకి సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు



గుంతకల్లులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గుంతకల్లులో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్

ప్రజాశక్తి - గుంతకల్లు

నియోజకవర్గ కేంద్రమైన గుంతకల్లులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవటానికి ఐదు రోజులపాటు ఎస్ఎఫ్ఐ చేపట్టిన జీపు యాత్ర బుధవారం మూడవ రోజు గుంతకల్లులో కొనసాగింది. ఈ సందర్భంగా గుంతకల్లు ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ బస్సు యాత్ర బృందానికి స్వాగతం పలికింది.అనంతరం గుంతకల్లు పట్టణంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యారంగ సమస్యలు పాలకుల చెవికెక్కించడానికి జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులపాటు జీపు యాత్ర చేపట్టామని అన్నారు. ఇందులో భాగంగా అనంతపురం టవర్ క్లాక్ వద్ద నుంచి ప్రారంభమైన యాత్ర గార్లదిన్నె, శింగనమల, తాడిపత్రి, గుత్తి, గార్లదిన్నె మీదుగా గుంతకల్లు పట్టణానికి చేరుకుందన్నారు. గుంతకల్లు పట్టణంలో అనేక సమస్యల నడుమ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ప్రధానంగా సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సీట్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారని అన్నారు. గుంతకల్లు పట్టణానికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరైందని అయితే సొంత భవనాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘంగా అనేక రకాలుగా ఉద్యమాలు నిర్వహిస్తే కనీసం పట్టించుకునే తీరిక ప్రభుత్వాలకు లేదన్నారు.గుంతకల్లు విద్యార్థులకు దశాబ్దాల కలయినటువంటి ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయలేదన్నారు.ఇలాంటి అనేక సమస్యల నడుమ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అవిశ్రాంతంగా పోరాడుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే క్రీడారంగ అభివృద్ధి కోసం జూనియర్ కళాశాలలో పీడీ, పీఈటీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించేంతవరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు వెంకటేష్, భీమేష్, శివ, వంశీ, జిల్లా నాయకులు విజయ్, కిషోర్, జయవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలి : జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవటానికి ఐదు రోజులపాటు చేపట్టిన ఎస్ఎఫ్ఐ జీపుయాత్ర బుధవారం ఉరవకొండ పట్టణానికి చేరుకుంది.ఈ సందర్భంగా ఉరవకొండ పట్టణ కమిటీ యాత్ర బృందానికి స్వాగతం పలికింది. అనంతరం ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందనాన్రు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఉరవకొండ జూనియర్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు హరూన్ రషీద్ , భీమేష్, శివ, వంశి, జిల్లా నాయకులు విజయ్,జయవర్ధన్, ఓము, ఉరవకొండ మండల అధ్యక్షుడు రాజేష్ మండల నాయకులు సిద్ధార్థ, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు



ఉరవకొండలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

'ర్యాపిడో'పై చర్యలు తీసుకోవాలి

అనంతపురం ఆల్ ఆటో ట్రేడ్ యూనియన్ వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆటో డ్రైవర్ల బతుకులను నాశనం చేస్తున్న ర్యాపిడో ప్రయివేటు సంస్థపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆల్ ఆటో ట్రేడ్ యూనియన్స్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం కార్యాలయంలో డిటిసిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాపిడో సంస్థ ద్వారా నగరంలోని ఆటో కార్మికులు రోజు రోజుకీ చాలా నష్టపోతున్నారన్నారు. ముఖ్యంగా వైట్ బోర్డు అర్హత కలిగిన టూవీలర్లకు ప్రయాణికులు తోలే అనుమతి ఏవిధంగా ఇచ్చారో తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భగత్‌సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ అజాంబాషా, కార్యదర్శి ఎన్టీఆర్ సీనా, కోశాధికారి ఆదినారాయణ, మహిళా కన్వీనర్ స్వాతి, ఆఫీస్ బేరర్ బంగారు నాగరాజు, ఎఐటియుసి ఆటో యూనియన్ కార్యదర్శి కష్ణ నాయక్, సహాయ కార్యదర్శి నరసింహులు, ఎఐఎఫ్‌టియు ఆటో నగర కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శి శీన, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆటో కార్మికులు

బ్యాంకు మేనేజర్ ఆత్మహత్య



మృతిచెందిన గోగర్ (పాతచిత్రం)

తాడిపత్రి : తాడిపత్రిలోని యూనియన్ బ్యాంకులో మేనేజర్‌గా పని చేస్తున్న గోగర్ (39) బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పంజాబ్ రాష్ట్రానికి చెందిన గోగర్ పట్టణంలోని యూనియన్ బ్యాంకులో మేనేజర్‌గా పని చేస్తూ ఒంటిరిగా పెద్దబజారులో అద్దెకు ఇల్లు తీసుకుని నివాసం ఉండేవాడు. ఈనేపథ్యంలో బుధవారం బ్యాంకుకు వెళ్లేందుకు సమయమైనప్పటికీ ఇంటి తలుపులు మూసి ఉండడంతో స్థానికులు బ్యాంకు సిబ్బందికి సమాచారం అందించారు. బ్యాంకు సిబ్బంది వచ్చి ఇంటిని పరిశీలించగా ఇంట్లో తాడుకు వేలాడుతూ కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించినట్లు తెలుస్తోంది. గోగర్ మృతిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నిబంధనలకు పాతర



పరిశ్రమకు కేటాయించిన స్థలంలో నిర్మించిన వాణిజ్యభవనంలో మద్యం దుకాణం

పారిశ్రామికవాడలో మద్యం దుకాణం

పరిశ్రమ స్థలంలో వాణిజ్య భవనాల నిర్మాణాలు

భవనాల్లో మద్యం దుకాణం, పర్మిట్ రూమ్ ఏర్పాటు

నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న ఎపిఐఐసి అధికారులు

ఎక్సైజ్ అధికారులు నిబంధనలకు పాతర వేశారు. హిందూపురం రూరల్ మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో ఏపీఐఐసీ నిబంధనలకు తిలోదకాలిచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య భవనాలను నిర్మించి అందులో మద్యం దుకాణాలు, పర్మిట్ గదులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజాశక్తి ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వెలుగులోకి తీసుకురాగా ఏపీఐఐసీ అధికారులు స్పందించి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప ఏటువంటి చర్యలు చేపట్టలేదు. దీంతో స్వార్థపరులు మరింత రెచ్చిపోయి మరిన్ని భవనాలను నిర్మించారు. పరిశ్రమకు కేటాయించిన స్థలంలో వాణిజ్య సముదాయాలు వెలిశాయి.

ప్రజాశక్తి-హిందూపురం

పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు రైతుల నుంచి సేకరించిన భూములను ఏపీఐఐసి తరపున పారిశ్రామికవేత్తలకు కేటాయిస్తారు. కేటాయించిన స్థలంలో ఏ పరిశ్రమ అయితే స్థాపిస్తామనిపారిశ్రామికవేత్తలు దరఖాస్తులో పేర్కొన్న విధంగా అదే పరిశ్రమను ఆ స్థలంలో ఏర్పాటు చేయాలన్నది నిబంధన. అయితే నిబంధనలకు పాతర వేసిన ఓ పారిశ్రామిక వేత్త ఏకంగా వాణిజ్య భవనాలను నిర్మాణం చేసి అద్దెకిచ్చి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇది తెలిసినప్పటికీ ఏపీఐఐసీ అధికారులు ఆ పారిశ్రామికవేత్త ఇచ్చే మామూళ్ల మత్తులో తూగుతూ చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పారిశ్రామిక వాడలో మద్యం దుకాణం నిర్వహించడం పై అటు పారిశ్రామికవేత్తలు, కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నప్పటికీ అధికారులు తమకేమీ తెలియదన్నట్టు వ్యవహరిస్తున్నారు. భోజన విరామ సమయంలో కార్మికులు బయటకు వెళ్లి మద్యం సేవించి తిరిగి విధుల్లోకి వస్తున్నారని, మద్యం మత్తులో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యత యాజమాన్యమే వహించాల్సి వస్తుందని పరిశ్రమల యజమానులు ఆందోళన చెందుతున్నారు. మద్యం దుకాణానికి కూత వేటు దూరంలో గార్మెంట్స్ పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో వందలాదిమంది మహిళలు విధులకు హాజరవుతున్నారు. సాయంత్రం గార్మెంట్స్ పరిశ్రమలలో విధులు ముగించుకొని తిరిగి వెళ్లే సమయంలో మద్యం మత్తులో మందుబాబులు మహిళలపై అఘాయిత్యాలు పాల్పడితే ఎవరు బాధ్యత అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇన్ని తెలిసినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు పారిశ్రామిక వార్డులో మద్యం దుకాణం నిర్వహించడానికి అనుమతులను ఎలా ఇచ్చారో ఎవరికి అర్థం కావడం లేదు. పరిశ్రమ స్థలంలో వాణిజ్య భవనాలను నిర్మాణం చేయడంతో పాటు ఆ భవనాలను అద్దెకిచ్చి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంపై కార్మిక సంఘం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి తొలగించడంతోపాటు పరిశ్రమకు కేటాయించిన స్థలంలో పరిశ్రమలే స్థాపించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



మద్యం దుకాణం వద్ద ఏర్పాటు చేసిన పర్మిట్‌రూము

ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదు



తుమకుంట పారిశ్రామిక వాడలో మద్యం దుకాణం ప్రారంభించినప్పటి నుంచి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాము. పారిశ్రామికవాడలో ఈ దుకాణం ఏర్పాటు చేసినప్పటి నుంచి స్టీల్, రసాయన పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు మద్యం తాగి విధులకు హాజరవుతున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో పాటు ఏపీఐఐసీ అధికారులు స్పందించి మద్యం దుకాణాన్ని పారిశ్రామిక వాడకు దూరంగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా పరిశ్రమకు కేటాయించిన స్థలంలో నిర్మాణం చేసిన వాణిజ్య భవనాలను తొలగించి, పరిశ్రమ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

రవికుమార్,
తుమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు

న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ ఎన్నిక ప్రజా విజయం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు. వి రాంభూపాల్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

న్యూయార్క్ మేయర్ గా డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ ఎన్నిక ప్రజా విజయం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు వి రాంభూపాల్ పేర్కొకన్నారు. బుధవారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం బి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.రాంభూపాల్ ముఖ్య అతితులుగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అమెరికా న్యూయార్క్ మేయర్‌గా డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారన్నారు. సామ్రాజ్యవాద అమెరికా దేశంలో ప్రత్యామ్నాయ సోషలిస్టు భావాల వ్యక్తి న్యూయార్క్ మేయర్‌గా డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ ఎన్నికను ప్రజా విజయంగా భావించవచ్చని అన్నారు. ఇది బడా కార్పొరేట్లపై న్యూయార్క్ ప్రజలు సాధించిన విజయం అని అభివర్ణించారు. ట్రంప్ కుట్రలను, కుతంత్రాలను, బెదిరింపులను ఎదిరించి గెలిచారన్నారు. అమెరికా గడ్డ మీద ఒక సోషలిస్టు భావాలు కలిగిన అభ్యర్థి విజయం సాధించడం చారిత్రాత్మకమని చెప్పారు. ఈ విజయం సోషలిస్టు శక్తులకు మరింత బలాన్ని చేకూరుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, జిల్లా కార్యదర్శి వర్గ బి.శ్రీనివాసులు, బాలరంగయ్య, ఎస్.నాగేంద్ర కుమార్, సావిత్రి, ఆర్.చంద్రశేఖర రెడ్డి, వి. రామిరెడ్డి, ఎం.కృష్ణమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌వి. నాయుడు, ఎం.నాగమణి, నిర్మల, మారుతి ప్రసాద్, కసాపురం రమేష్, సాకే నాగరాజు, భాస్కర్, జగన్ మోహన్ రెడ్డి, ముత్తుజా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరావు

ప్రయాణికులకు మెరుగైన సేవలు

నైరుతి రైల్వే జనరల్ మేనేజర్ ముకుల్ శరన్ మాథూర్

ప్రజాశక్తి-రాయదుర్గం

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని నైరుతి రైల్వే జనరల్ మేనేజర్ ముకుల్ శరన్ మాతూర్ అన్నారు. బుధవారం చిక్క జాజూరు- రాణి బెన్నూరు, చిక్క జాజూరు - మలకల్మూరు సెక్షన్ల మధ్య రైలు మార్గం పరిస్థితి రైల్వేస్టేషన్‌లో పరిస్థితిని మైసూరు డివిజన్ స్థాయి అధికారులతో కలిసి ముకుల్ శరన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాయదుర్గం రైల్వే యాక్షన్ కమిటీ సభ్యులు జయంతి సురేష్‌కుమార్, వి.అంబాజీరావు తదితరులు రైల్వే అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయదుర్గం జంక్షన్ స్టేషన్‌లో మైసూరు - వారణాసి, యశ్వంత్పూర్- జైపూర్, టాటా నగర్ - యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపాలని విన్నవించారు. అదేవిధంగా రైల్వేస్టేషన్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. తర్వాత జనరల్ మేనేజర్ చిక్క జాజూరు, రాణిబెన్నూరు స్టేషన్‌లో రైల్వే సిబ్బంది కోసం కొత్తగా నిర్మించిన వసతి గృహాలను ప్రారంభించారు. జనరల్ మేనేజర్ హుబ్లీ నుండి వచ్చిన ప్రత్యేక రైలులో చిక్క జాజురు నుండి మలకల్ మూర్, రాయదుర్గం సమీపంలోని బాదన హాల్ క్రాసింగ్ స్టేషన్ భవనాలను విండో ట్రయలింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులలు, రైల్వే సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైసూర్ డివిజన్ డిఆర్ఎం ముదిత్ మిట్టల్, డిఒఎం హరిత, పిసిఒ ప్రశాంత్, పిసిఇ సిఎం గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



రైల్వే జిఎం శరన్‌మాతూర్‌కు సమస్యలను వివరిస్తున్న రైల్వే యాక్షన్ కమిటీ సభ్యులు



రోడ్డుపక్కన పొలంలో గుంతలోకి వాలిపోయిన ఆర్టీసీ బస్సు

పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బడిబస్సు

తప్పిన పెనుప్రమాదం
విద్యార్థులు క్షేమం

ప్రజాశక్తి - పుట్లూరు

మండలంలోని పుట్లూరు, చింతకుంట రహదారిలో ఆర్టీసీ బడిబస్సు బుధవారం సాయంత్రం అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. బస్సు రోడ్డుపక్కన ఉన్న గుంతలోకి వాలిపోయింది. బస్సు స్టీరింగ్ స్ట్రక్ కావటంతో ఈ ప్రమాదం జరిగిందని డ్రైవర్ చెబుతున్నారు. మండల కేంద్రంలోని మోడల్, జడ్పీ స్కూళ్లకు చెందిన దాదాపు 90 మంది విద్యార్థులను ఎక్కించుకుని ఆర్టీసీ బస్సు మడ్డిపల్లికి బుధవారం సాయంత్రం బయలుదేరింది. పుట్లూరు,చింతకుంటకు మధ్యలో బస్సు స్టీరింగ్ స్ట్రక్ అయి పోలాల్లోకి దూసుకెళ్లింది. ఈ సమయంలో బస్సు నిదానంగా వెళుతుండటంతో నెమ్మదిగా రోడ్డుపక్కన ఉన్న గుంతలోకి వాలిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే చుట్టుపక్కన ఉన్న గ్రామాల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. తమ పిల్లలకు ఎలాంటి గాయాలు కాకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ బస్సులో రోజుకు 80 నుంచి 90 మంది విద్యార్థులు పుట్లూరు లోని మోడల్ స్కూలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ గ్రామాలకు వెళుతుంటారని 9 గ్రామాలకు ఈ ఒక్క బస్సే దిక్కనిఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వెంటనే ఆర్టీసీ అధికారులు మరొక బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని మోడల్ స్కూల్ చైర్మన్ నారాయణస్వామి తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో రైతు

బ్యాంకు ఖాతాలో నుంచి రూ.2.92 లక్షలు బదలాయింపు
సెల్ మెసేజ్ చూసి ఖంగుతిన్న రైతు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

సైబర్ నేరగాళ్ల వలలో ఓ పేదరైతు పడ్డాడు. ఈవిషయం ఒక రోజు ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. అందుకు సంబందించిన వివరాలు...కళ్యాణదుర్గం మండలం బాలవెంటాపురం గ్రామానికి చెందిన దాసరి నాగార్జున అనే రైతు టమోటా పంట విక్రయించగా వచ్చిన తన సొమ్మును అనంతపురం పట్టణంలోని న్యూటౌన్ కెనరా బ్యాంకులో తనకు చెందిన ఖాతాలో నెల క్రితం జమచేసుకన్నాడు. రూ.2.92లక్షలు జమచేసుకుని రబీలో బోరుబావుల కింద ఐదు ఎకరాలలో వేరుశెనగ, ఐదు ఎకరాలలో బొప్పాయి పంట సాగు చేయాలని భావించారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం 2.40గంటల సమయంలో రైతు నాగార్జున ఖాతా నుంచి డబ్బులు డ్రాచేసినట్లు ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వచ్చింది. దీంతో ఖంగుతిన్న రైతు అనంతపురంలోని కెనరాబ్యాంకు వెళ్లి జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఖాతా నెంబర్ ఆధారంగా పరిశీలించిన అధికారులు పిఎం యోజన యాప్ నుంచి ఎస్‌బిఐ ఇంపాల్‌కు బదిలీ అయ్యిన్నట్లు నిర్ధారించారు. రైతుకు జరిగిన విషయాన్ని బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లితామని అక్కడి బ్యాంకు అధికారులు చెప్పారు. బాధిత రైతు అనంతపురంలోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

ప్రజాశక్తి
www.prajasakti.com

బెళుగుప్పను కరువు మండలంగా ప్రకటించాలి

ఎపి రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-బెళుగుప్ప

బెళుగుప్పను కరువు మండలంగా ప్రకటించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో తహశీల్దార్ అనిల్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది సకాలంలో వర్షాలు రాకపోవడంతో ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు మండలాల జాబితాలో బెళుగుప్పను చేర్చకపోవడం బాధాకరమన్నారు. రైతులు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి సాగు చేస్తే కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తొలగించిన వేరుశనగ, మొక్కజొన్న, ఇతర పంటలు తడిసి తీవ్రంగా



వినతిపత్రం అందజేస్తున్న ఎపి రైతుసంఘం నాయకులు

దెబ్బతిన్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్పందించి అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రాయితీ డ్రిప్‌ను సద్వినియోగం చేసుకోండి

ఎపిఎంఐపి పీడీ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రాయితీతో అందిస్తున్న డ్రిప్, తుంపర సేద్యం పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎపిఎంఐపి పీడీ రఘునాథ్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని కురాకులతోట, పాపంపల్లి, పాలవాయి, తిమ్మసముద్రం గ్రామాల్లో రైతుల పొలాల్లో రైతులు అమర్చుకున్న డ్రిప్, తుంపర సేద్యం పరికరాలను ఎంఐఎఒ మల్లేష్, కంపెనీ ప్రతినిధులతో సందర్శించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి రైతు వారి విస్తీర్ణతకు అనుగుణంగా రాయితీ పొందే అవకాశం ఉంటుందన్నారు. పదెకరాల వరకూ రైతులు 90 శాతం, ఎస్సీ, ఎస్టీలు ఐదెకరాల వరకు వందశాతం



పరికరాలను పరిశీలిస్తున్న పీడీ రఘునాథ్‌రెడ్డి

రాయితీ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో క్యాప్టెన్ కంపెనీ డిసిఎ ఆంజనేయులు, ఎంఐఎం కంపెనీ ఇపిసి మహేంద్ర, స్కిప్పర్ కంపెనీ ఎఫ్‌సిఒ వేణుగోపాల్ పాల్గొన్నారు.

నేడు కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-అనంతపురం

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా గురువారం అనంతపురంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడాకోవాల్సిన అవసరం యువత, విద్యార్థులు, మేధావులు ఉందన్నారు. గతంలో ప్రయివేట్ మెడికల్ కళాశాలలను ప్రోత్సహించిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేట్‌కు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతోపాటు ప్రజలకు సూపర్‌స్పెషాలిటీ వైద్యాన్ని అందించాలని జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో 17



విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి యువజన విభాగం నాయకులు

కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అనంతపురంలో చేపట్టే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస్‌దత్త, నగర కార్యదర్శి మైను, యువజన విభాగం నాయకులు హరి, సత్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE: ANANTHAPURAMU.
E.P.NO.90/2023 in O.S.373/2015

Between:
B.Bhavani W/o Late B.Soma Sekhar Gowd, D.No:21-317, Brahmin. St Old Town, Ananthapur **...Decree Holder.**

AND

V.Ramanjaneya Reddy S/o V.Chenna Reddy, D.No:21-317, Brahmin. St Old Town, Ananthapur **...Judgement Debtor**

ప్రతివాదికి నోటీసు (J.Dr)

ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడం ఏమనగా మీపైన దావా నోటీసు ఎన్నిసార్లు నోటీసు బ్యాట కట్టినా మీరు నోటీసు తీసుకొనడంలేదు. కావున కోర్టువారు మీ నోటీసు నిమిత్తం 19/11/2025న వాయిదా వేయబడినది. సదరి వాయిదా తేదిన మీరు కాని లేదా మీ తరుపున వకీలును పెట్టుకొని వారి ద్వారా వకాలత్తు వేసి కేసు నడిపించుకోవలసి ఉంటుంది. మీరు సదరి వాయిదా తేదిన రాకపోయిన ఎడల మిమ్ములను అరెస్టు చేయుటకు కోర్టు ద్వారా నోటీసు వస్తుంది అని ఈ నోటీసు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

స్థలము: అనంతపురం
తేది:19/11/2025

ఇట్లు
ఎ.యన్.గురుప్రసాద్,
వకీలు, అనంతపురం. సెల్:9440777779

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.212/2022

మధ్యలో :
షేక్ పీర్ మహమ్మద్ ...పిటీషనరు
మరియు
యస్.భాస్కర్, వగైరాలు ...రెస్పాండెంట్స్
టు :-
R1) యస్.భాస్కర్, తండ్రి సుబ్బన్న,
నివాసం - డోరు నెం.7-46,
రాణింగర్ (అధర్స్), అనంతపూర్ టౌన్,
అనంతపురం జిల్లా.

పై నంబరు యం.వి.ఓ.పి.లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపినను,వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 18-11-2025న వాయిదా వేసి సదరు వాయిదాను ఈపేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల అక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 18-11-2025.

ఇట్లు
గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,
యం.ప్రమోద్,
జె.అనిల్ కుమార్
డి.హెచ్.ఆర్స్ తరపున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా..



పనులను పర్యవేక్షిస్తున్న చికెన్ శ్రీనివాసులు యాదవ్

సమస్య పరిష్కారంపై హర్షం

గుత్తి : పట్టణ శివారులోని జెడ్.వీరారెడ్డి కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కాలనీలో పర్యటించిన టిడిపి ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్‌కు సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల, ప్రజాసంఘాల నాయకులు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో గుత్తి ప్రభుత్వా సుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శ్రీనివాసు లు యాదవ్ జెడ్.వీరారెడ్డి కాలనీకు వెళ్లే ప్రధాన రహదారికి మరమ్మతులు చేయించారు. వరుసగా కరిసిన వర్షాలకు రోడ్డు బురదతో ఉండటంతో ట్రాక్టర్ ద్వారా ఎర్రమట్టిని వేయించి గుంతలు పూడ్చారు. రహదారి సమస్య పరిష్కరించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో డిపిఒ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించడంతోపాటు సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గోపాల్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు బాషా అధ్యక్షతన కార్మికులు నగరంలోని రుద్రంపేట బైపాస్ నుంచి ర్యాలీగా డిపిఒ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 575 గ్రామ పంచాయతీల్లో కార్మికులు పని చేస్తున్నారన్నారు. పంచాయతీలను శుభ్రంగా ఉంచడానికి కార్మికులే కీలకమన్నారు. రోడ్లు, కాలువలు, వీధిదీపాలు, నీటి సరఫరా, ఇంటి గుత్తలు వంటి అనేక రకాల



ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు, సిఐటియు నాయకులు

పనులు చేస్తూ అభివృద్ధికి పాటుపడుతుంటే నెలల తరబడి జీతాలు చెల్లించకుండా వెట్టి చాకిరీ చేయించుకోవడం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం తీసుకోవాల్సిన పోస్ట్ శాంక్షన్‌లు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, పెరుగుతున్న ధరలకు అనుగునంగా జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. విషయం తెలుసుకున్న ఎఒ నాగరాజు కార్మికుల వద్దకు వచ్చి జిల్లా డిపిఒ అందుబాటులో లేనందున ఫోన్లో మాట్లాడి, ఈనెల 14వతేదీన జాయింట్ సమావేశం వేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వినతిపత్రం అందజేసి ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు, మధు, నాగేంద్ర, పెద్దన్న, మూర్తి, వేణు, వీరాంజి, శ్రీనివాసులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

లోకేష్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

8న కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మంత్రి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గంటౌన్

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖమంత్రి నారాలోకేష్ పర్యటన నేపథ్యంలో కళ్యాణదుర్గంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. నారా లోకేష్ ఈనెల 7న కళ్యాణదుర్గం చేరుకుని 8వతేదీ కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా వారంరోజులుగా కంబదూరు రోడ్డులోని కనకదాస సర్కిల్‌లో అభివృద్ధి పనులను స్వాయనా ఎమ్మెల్యేనే పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీష్ కళ్యాణదుర్గం వచ్చి ఎమ్మెల్యేతో చర్చించారు. ఇక ఆర్‌డిఒ వసంతబాబు, డీఎస్పీ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, ఆర్అండ్‌బి, ఇతర శాఖల అధికారులు అభివృద్ధి పనుల్లో నిమగ్నమయ్యారు. కనకదాసు సర్కిల్, పట్టణంలోని ప్రధాన రహదారులు, ఎంపిడిఒ కార్యాలయం నుంచి టీసర్కిల్, బళ్లారి రోడ్డు, గాంధీ సర్కిల్, వాల్మీకి సర్కిల్‌లతోపాటు కనకదాసు సర్కిల్ వరకూ పనులు చురుకుగా సాగుతున్నాయి.

భారీ జన సమీకరణకు కసరత్తు

లోకేష్ పర్యటనకు భారీ జనసమీకరణ చేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో పాటు టీడీపీ వర్గాలు



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

శ్రమిస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే అల్లుళ్లు ధర్మతేజ, అవినాష్‌తో పాటు సీనియర్ నాయకులు రామ్మోహన్‌చౌదరి, చౌళం మల్లికార్జున, వైపీ రమేష్, కోనంకి రాజశేఖర్, ఇతర మండలాల వారు ఎవరి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. అవినాష్, ధర్మతేజ కలిసి మండలాల వారీగా సమీక్ష చేసి స్వయంగా ఇళ్లకు వెళ్లి ఆహ్వానిస్తున్నారు. అందుకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి సిద్ధమయ్యారు.

పంట సాగులో విత్తనశుద్ధి తప్పనిసరి

'పొలంబడి'లో వ్యవసాయ శాఖ అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం

రబీలో పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎ.వెంకటకుమార్ సూచించారు. బుధవారం ఎ.నారాయణపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో పంటలను సాగు చేసేటప్పుడు విత్తనశుద్ధి కాన్ఫిడర్‌తో ఖచ్చితంగా చేసుకోవాలన్నారు. దీనివల్ల 30 నుంచి 40 రోజుల వరకు పంటను రసం పీల్చు పురుగుల నుంచి కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బ్యాళ్ల మురళీకృష్ణ,



అవగాహన కల్పిస్తున్న పుట్లూరు ఎఒ కాత్యాయిని



అవగాహన కల్పిస్తున్న పుట్లూరు ఎఒ కాత్యాయిని

రైతు సేవాకేంద్రం సిబ్బంది శ్రీవిద్య, రైతులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల పరిధిలోని శనగలగూడూరు, తక్కల్లపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారిణి కాత్యాయిని ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రబీలో సాగు చేసిన పప్పుశనగ పంట సాగు, తెగుళ్లపై సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ చిన్న నాగిరెడ్డి, ఎంపిఇఒ రాజ్యలక్ష్మి, సావిత్రి, రైతులు పాల్గొన్నారు.




విరాళం అందజేస్తున్న దృశ్యం

చిత్రపటాల ఏర్పాటుకు వితరణ

కుందుర్పి : మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అపిలేపల్లి గ్రామానికి చెందిన పి.యోగానంద దేశ స్వాతంత్ర్య యోధులు, నాయకుల చిత్రపటాలు ఏర్పాటు చేసేందుకు వితరణ చేశారు. ఈమేరకు ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్పకు బుధవారం రూ.10వేల మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నాయకుల కృషిని స్మరిస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు మంచిబాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులుచ గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అశ్వర్థనారాయణ స్వామి కళ్యాణం

పెద్దపప్పూరు : కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలం పరిధిలోని అశ్వర్థ నారాయణస్వామి భవాని భీమలింగేశ్వర స్వామి కళ్యాణం బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఆలయ పురవీధుల గుండా మేళతాలాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, కమిటీ సభ్యులు వెంకటనారాయణ, చితంబరి పాల్గొన్నారు.



పూజలు చేస్తున అర్చకులు

సేవాలాల్ ఆలయంలో రజతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గుత్తి

బంజారాల ఆరాధ్యదైవం సేవాఘడ్ (సంత్ శ్రీ సేవాలాల్ ఆలయం)లో బుధవారం రజతోత్సవ వేడుకలను నిర్వహించారు. సేవాలాల్ ఆలయం, మాతా జగదాంబ ఆలయాన్ని నిర్మించి 25 ఏళ్లయిన సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు కొర్ర జగన్నాథరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు మారుతీప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం, ఉమామహేశ్వర స్వామి కళ్యాణం చేశారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని లక్ష దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ వర్కింగ్ అధ్యక్షులు రవీంద్ర నాయక్, ఉపాధ్యక్షుడు కేశవ నాయక్, సభ్యులు అశ్వర్థ నాయక్, బాలా నాయక్, భూక్య వెంకటరమణ నాయక్, డాక్టర్ శ్రీరాములు నాయక్, మీటు నాయక్, చక్రి నాయక్, బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బస్సుల తనిఖీ గడువు పెంచాలని వినతి

ప్రజాశక్తి-అనంతపురం

కర్నూలు బస్సు ప్రమాదం నేపథ్యంలో ప్రయివేట్ బస్సులు ఆర్‌టిఒ తనిఖీకి గడువు పెంచాలని జిల్లా ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (అపుస్మా) స్టేట్ కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో డిటిసి సోము వీర్రాజును సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేట్ బస్సులను ఆర్‌టిఒ తనిఖీ చేసేందుకు ఈనెల 10వ తేదీ గడువు విధించిందన్నారు. ఈ సమయం కొంత పెంచాలని కోరారు. అనంతరం అశోక్‌నగర్‌లోని శ్రీసాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు కె.సుబ్బారెడ్డి, కార్యదర్శి రవిశంకర్‌ప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, అన్వర్‌బాషా, శశిభూషన్, శ్రీనాథ్, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న అపుస్మా నాయకులు

నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయండి

మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మంత్రి నారా లోకేష్ పర్యటనను ద్విగ్విజయం చేయాలని టిడిపి మండల కన్వీనర్ పాలకొండ శ్రీరాములు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో వెలుగు సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వతేదీ శనివారం కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన భక్త కనకదాస విగ్రహాన్ని నారాలోకేష్ ప్రతిష్టించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వెలుగు కార్యాలయ సిబ్బంది, గ్రామైక్య సంఘ మహిళలు, కురుబ బాంధవులు, మండలంలోని యానిమేటర్లు భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం పిలుపునిచ్చారు. ఈ



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ శ్రీరాములు

కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు అంకే ఓబులేష్, క్లస్టర్-2 ఇన్‌ఛార్జి నాగరాజు, క్లస్టర్.1 ఇన్‌ఛార్జి వన్నూరుస్వామి, ఎపిఎం నారప్ప, సీసీలు మారెప్ప, శ్యామన్న, తిప్పేస్వామి, యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

బుక్కరాయసముద్రం : మండలంలోని పలువురికి మంజూరైన సిఎం సహాయనిధి చెక్కలను బుధవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ నియోజకవర్గంలోని పలువురికి రూ.31,49,207 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేదలకు సిఎం చంద్రబాబు భరోసా ఇవ్వడం చాలా సంతోంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దండువారిపల్లి ఆదినారాయణ. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈకేవైసీ పూర్తి చేయండి



మాట్లాడుతున్న ఎంపిడిఒ అలివేలమ్మ

పుట్లూరు : మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల కూలీల ఇకెవైసిని త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఒ అలివేలమ్మ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ ఇకెవైసి చేయడంలో మండలం చాలా వెనుకబడి ఉందన్నారు. కావున వెంటనే ఇకెవైసి సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ తులసీప్రసాద్, ఈసీ అంజనకుమార్, టిఎలు, బిఎఫ్‌టిలు, ఎఫ్ఎలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గజగౌరీ ఉత్సవం

బొమ్మనహాల్ : కార్తీకమాసాన్ని పురస్కరించుకుని మండలంలోని బొమ్మనహాల్, ఉద్దేహాల్, శ్రీధరఘట్ట, సింగేపల్లి, నేమకల్లు, హరేసముద్రం, దేవగిరి, కురువల్లి, చంద్రగిరి, ఉంతకల్లు గ్రామాల్లో గజగౌరీ ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారినిక కొలువుదీర్చి పసుపు కుంకుమ, పట్టుచీరలు, ఆభరణాలను అందంగా అలంకరించి కుంకుమార్చనలు చేశారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు.

అక్షరాంధ్ర వాలంటీర్లకు వాచకాలు పంపిణీ

నార్పల : మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో బుధవారం అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్లకు వాచకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ సూపర్‌వైజర్ ఉషారాణి, ఎపిఒ ఎర్రమ్మ రమేష్ రామారావు, వెలుగు సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పశుపతినాథుడిని దర్శించుకున్న జిల్లా అదనపు జడ్జి

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని చదం గ్రామ సమీపంలో లింగాల బండపై వెలసిన పశుపతినాథుని ఎస్సీ, ఎస్టీ స్పెషల్ అదనపు జిల్లా జడ్జి సాదుబాబు బుధవారం కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత తీర్థప్రసాదాలు అందించారు.

పంటసాగుపై అవగాహన

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని వెంకటాపురంలోని రైతు నల్లప్పరెడ్డి పొలంలో జీవామృతం, ద్రవ జీవామృతం, భీజామృతం, విత్తన గుళికలు (పెల్లిటిజేషన్) తయారీ విధానాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సిటి, ఐఒ డిపిఎం లక్ష్మానాయక్ అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎం నవీన్, సర్పంచు వసంత, జొన్నా రామయ్య, ఎఫ్ఎంటి రాజీవ్‌గాంధీ , ఎల్.1 చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

కార్మికులకు శిక్షణ



శిక్షణ ఇస్తున్న స్వచ్ఛాంధ్ర టీం సభ్యులు

గుత్తి : మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ భవనంలో కమిషనర్ బి.జబ్బార్‌మియా ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్‌పై పారిశుధ్య కార్మికులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఇందులుఒ భాగంగా స్వచ్ఛాంధ్ర టీం ద్వారా విధి నిర్వహణలో కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక దీపోత్సవం

రాయదుర్గం : కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని భక్త మార్కండేయ స్వామి ఆలయంలో దేవరకొండ వంశస్థులు కేదార గౌరీ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సామాజికవర్గం అధ్యక్షులు అరవ శివప్ప, సామాజికవర్గ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్యాంపునకు 'ఎస్ఆర్ఐటి' విద్యార్థి



విద్యార్థినిని అభినందిస్తున్న ఎస్ఆర్ఐటి సిబ్బంది

శింగనమల : బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటి) సివిల్ ఇంజినీరింగ్ విభాగం 3వ సంవత్సరం ఎన్‌సిసి క్యాడెట్ పి.పవిత్ర జాతీయ స్థాయి 'ఐడియా, ఇన్నోవేషన్ క్యాంపునకు ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.బాలకృష్ణ, వైస్‌ఛైర్మన్ ఎం.రంజిత్‌రెడ్డి, సివిల్ విభాగం హెచ్ఒడి టి.చిన్న వెంకటరెడ్డి, తదితరులు పవిత్రకు అభినందనలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

పేకాటజూదరులు అరెస్టు

బొమ్మనహాల్ : మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో పేకాట జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ నబీరసూల్ తెలిపారు. ఆయన తెలిపన వివరాల మేరకు.. ఉద్దేహాల్ గ్రామ చివర కంపచెట్లలో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడి చేసినట్లు తెలిపారు. ఇందులో 56 పేకముక్కలు, రూ.6,350 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో జమేదార్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు